క్లుప్తంగా

ఆలయాభివృద్ధికి ఆర్థికసాయం



చెక్కు అందిస్తున్న ధర్మ స్థల అధికారి

పావగడ: పట్టణంలోని ఆఫ్ బండ పై కొలువు తీరిన కాళికా దేవి ఆలయాభివృద్ధికి స్థానిక శ్రీ క్షేత్ర ధర్మస్థల సంఘం రూ.లక్ష ఆర్థిక సాయం శుక్రవారం అందించింది. ఈ సందర్భంగా శ్రీ క్షేత్ర ధర్మ స్థల సంఘం అధికారి మహేశ్ చేతుల మీదుగా చెక్కును ఆలయ సమితి కార్య దర్శి నరేశ్ అందుకున్నారు. కార్యక్రమంలో కాళికాదేవి అభివృద్ధి ట్రస్ట్ అధ్యక్షురాలు నం దిని నరేశ్, ధర్మ స్థల సంఘం స్త్రీ శక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.

నేడు షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మడకశిర: పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవాన్ని శనివారం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలి పారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ పూజా కార్యక్రమా లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు జిల్లా స్థాయి చదరంగం పోటీలు

హిందూపురం టౌన్: శ్రీసత్యసాయి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హిం దూపురం పట్టణంలో జిల్లా ఓపెన్, మహిళల చెస్ చాంపియన్ షిప్–2024 ఎంపిక, పోటీ లను నిర్వహించనున్నారు. ఈమేరకు అసోసి యేషన్ సెక్రటరీ నాగార్జున, చెస్ కోచ్ ఆరీ ఫుల్లా శుక్రవారం ఓప్రకటన విడుదల చేశారు. ఓపెన్ విభాగంలో ఎంపికైన వారు టాప్ 4 క్రీడాకారులు ఈ నెల 27, 28వ తేదీల్లో విజయ వాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెస్ చాం పియన్ షిప్ పోటీల్లో, మహిళా విభాగంలో ఎం పికైన టాప్–4 క్రీడాకారులు హిందూపురంలో జరిగే రాష్ట్ర స్థాయి ఉమెన్ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9182611281 నంబర్‌లో సంప్ర దించాలని సూచించారు.

డిగ్రీ ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు

మడకశిర: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో 1994–95 నుంచి 2014–15 విద్యా సంవత్సరాల్లో డిగ్రీ ఫెయిల్ అయిన విద్యా ర్థులకు సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి అధి కారులు అవకాశం కల్పించినట్లు స్థానిక ఎస్వై టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య తెలిపారు. ప్రథమ, ద్వి తీయ, తృతీయ సంవత్సరాల్లో వివిధ సబెక్ట్ లలో ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలు రావడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. జూలై, ఆగస్టులో వీరికి పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జూన్ 14లోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో సంప్రదిం చాలని కోరారు.

తల్లిని మించిన దైవం లేదు



మాతృమూర్తులను సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం: ప్రపంచంలో తల్లిని మించిన దైవం లేదని స్థానిక ఈశ్వరీయ విశ్వ విద్యా లయం నిర్వహకురాలు పుష్పక్క పేర్కొన్నారు. శుక్రవారం మాతృదినోత్సవాన్ని పురస్కరిం చుకుని స్థానిక ఈశ్వరీయ విశ్వ విద్యాలయం లో తల్లులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పుష్పక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలన్నారు. అనంతరం తల్లి విశిష్టతను వక్తలు వివరిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పం పిణీ చేశారు. కొంతమంది తల్లులకు శాలువా, కీరిటంతో సన్మానం చేశారు.

4 వరకూ ఎన్నికల కోడ్

హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల కోడ్ జూన్ 4 వరకు అమల్లో ఉంటుందని వన్‌టౌన్ సీఐ వి. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో వాహనాలకు మినహా బాటిళ్లు, క్యాన్లకు పెట్రోలు పట్టొద్దని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశా మన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గడ్డివామి దగ్ధం

సోమందేపల్లి: చల్లాపల్లిలో గడ్డివామి దగ్ధమైం ది. వివరాలు.. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత సుబ్బిరెడ్డికి చెందిన గడ్డివా మికి గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి నిప్పు పెట్టారు. గమనించిన గ్రామస్తులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అం దించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మం టలు ఆర్పారు. అయితే అప్పటికే 10 ట్రాక్టర్ల గడ్డి కాలిపోయినట్లు బాధిత రైతు వాపో యాడు.

విత్తన వేరుశనగ సిద్ధం

- ఆర్బీకేలకు చేరుతున్న విత్తనకాయలు
- ఇప్పటి వరకు 6 ఆర్బీకేలకు చేరిన 600 క్వింటాళ్లు
- ఆర్బీకేల్లో ప్రారంభమైన రిజిస్ట్రేషన్



మడకశిర ఆర్బీకే వద్ద లారీ నుంచి వేరుశనగ విత్తన బస్తాలను అన్‌లోడ్ చేస్తున్న దృశ్యం

మడకశిర: నియోజకవర్గవ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయడానికి అవసరమైన వేరుశనగ విత్తన కాయలను సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సబ్సిడీతో రైతులకు అందిం చడానికి వీలుగా వేరుశనగ విత్తన కాయలను నియో జకవర్గంలోని ఆర్బీకేలకు సరఫరా చేసే ప్రక్రియను వ్యవసాయ అధికారులు ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ వేరుశనగ విత్తన పంపిణీ ప్రక్రియకు గ్రీన్‌సి గ్నల్ ఇచ్చింది. ఈనేపథ్యంలో సకాలంలో రైతులకు వేరుశనగ విత్తనాన్ని అందించడానికి అవసరమైన చర్యలను అధికారులు చేపట్టారు. ఇందులో భాగం గా మడకశిర నియోజకవర్గానికి వేరుశనగ విత్తన కాయల సరఫరా ప్రారంభించారు. ఇప్పటికే మడక శిర మండలంలోని 6 ఆర్బీకేలకు వేరుశనగ విత్తనకా యలను సరఫరా చేశారు. ఒక్కో ఆర్బీకేకి 100 క్విం టాళ్ల చొప్పున మొత్తం 600 క్వింటాళ్లు విత్తనం సర ఫరా అయినట్లు మడకశిర ఏఓ తిమ్మప్ప తెలిపారు. దశల వారీగా నియోజకవర్గంలోని 71 ఆర్బీకేలకు కూడా విత్తనాన్ని సరఫరా చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్బీకే స్థాయిలోనే రైతులకు వేరుశనగ విత్తన కాయలను అందిస్తామని తెలిపారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభం

వేరుశనగ విత్తనం కోసం రైతులు తమ పేర్లను ఆర్బీకేల్లో నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే విత్తనం అందించనున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఆర్బీకేల స్థాయిలోనే వేరుశనగ విత్తనం అవసరమైన రైతులు తమ పేర్లను నమోదు చేసుకో వడానికి అవకాశం కల్పించింది. శుక్రవారం నుంచి విత్తనం కోసం రైతులు తమ పేర్లను ఆర్బీకేల్లో రిజి స్ట్రేషన్ చేసుకునే ప్రక్రియను ప్రారంభించింది. విత్తనం అవసరమైన రైతులు తమ పేర్లను ఆయా ఆర్బీకేలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఓ తిమ్మప్ప కోరారు.



వేరుశనగ విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న ఆర్బీకే సిబ్బంది

తెలుగు తమ్ముళ్ల గోవా టూర్

- ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసిన నేతలకు విందులు
- ఎమ్మెల్యే బాలకృష్ణ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ఇతర నేతలు

హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో హిం దూపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లను ప్రలోభా లకు గురిచేసిన నాయకులకు ఎమ్మెల్యే బాలకృష్ణ గోవా టూర్‌కు పంపినట్లు ఆ పార్టీ వర్గాలు తెలియజేశాయి. గుంటూరు నుంచి వచ్చిన పీఏ పార్టీ కోసం పనిచేసిన వారితో గోవాలో ఎంజాయ్ చేస్తున్నట్లు చెబుతు న్నారు. పట్టణంలోని టీడీపీ ముఖ్యనాయకులతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు చెందిన ఇద్దరేసి నాయకులను తీసుకెళ్లినట్లు సమాచారం. రెం డు రోజులుగా వారు అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.

మేమేం పాపం చేశాం..

నియోజకవర్గ వ్యాప్తంగా కొంత మందికే ప్రాధాన్యత ఇచ్చి పీఏ ముఖ్యులను మాత్రమే గోవాకు తీసుకెళ్లడం పురంలో పెద్ద దుమారం రేపుతోంది. పార్టీ కోసం వార్డులు, గ్రామాల్లో ఓట ర్లకు డబ్బు పంపిణీ చేసేందుకు తమను వాడుకొని పని అయిన తరువాత గాలికి వదిలేవారని చాలా మంది నాయకులు బహిరంగా చర్చించుకుంటు న్నారు. కనీసం ఖర్చులకు కూడా ఇవ్వక మిగిలిన మొత్తాన్నీ వెనక్కి తెప్పించుకోవడాన్ని జీర్ణించుకోలే కపోతున్నారు. ఓటర్లకు ఇచ్చిన నగదులో కొంత మంది నాయకులు పంపిణీ చేయకుండా వెనకేసుకు న్నారని ఫలితాల తరువాత వారి నుంచి కక్కిసామని బెదిరిస్తున్నారంటే పీఏలు ఏ స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

పోలీసులను అనుకూలంగా మలచుకొని..

హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు, లేపాక్షి, పట్టణంలోని ఓ స్టేషన్ పరిధిలో పోలీస్ అధి కారులతో పాటు సిబ్బందిని ప్రలోభాలతో తమకు అనుకూలంగా మార్చుకొన్న టీడీపీ నాయకులు ఏకంగా వైఎస్సార్‌సీపీ నాయకులపై కేసులు పెట్టేం దుకు వెనుకాడటం లేదు. ఇక హిందూపురం, లేపా క్షిలోనూ ఎన్నికల్లో జరిగిన చిన్నపాటి గొడవలను పోలీసులు భూతద్దంలో చూపుతున్నారు. దీని వెనుక టీడీపీ నాయకుల ఒత్తిడి ఉన్నట్లు తోటి సిబ్బందే చర్చించుకోవడం గమనార్హం.

ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం



రొళ్లలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

రొళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌ఎల్ ఈరలక్కప్ప పేర్కొన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో పోలింగ్ సరళిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మండ లంలోని 32 పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ జగనన్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితు లైన వైఎస్సార్‌సీపీ మద్దతుగా నిలిచారన్నారు. అం దుకోసమే ఎన్నడు లేని విధంగా ఉదయం 6.30 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 151 స్థానాలకు పైగా అసెంబ్లీ, 22 స్థానాలకు పైగా ఎం పీ స్థానాలు కైవసం చేసుకుని వైఎస్సార్‌సీపీ మళ్లీ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. చంద్ర బాబు బీజేపీ, జనసేన పార్టీతో జతకట్టి ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంతో ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వైస్ ఎంపీపీ నాగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ లోకేష్, కాకి వైస్ సర్పంచ్ రాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు విజయరం గేగౌడు, శశికుమార్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగళి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ రెండోసారి అధికారం లోకి రావడం ఖాయమని మడకశిర ఎమ్మెల్యే అభ్య ర్థి ఈరలక్కప్ప ధీమావ్యక్తం చేశారు.శుక్రవారం అగ ళి, కోడిపల్లి గ్రామాల్లో ఎంపీపీ రేణుక ఇంటి వద్ద సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిపై నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా ఈరలక్కప్ప మాట్లాడుతూ ప్రతి బూత్ వద్ద వృ ద్ధులు, మహిళలు అత్యధిక సంఖ్యలో బారులు తీరడం ఓటు వేయడం తమకు కలిసి వస్తుంద న్నారు. మడకశిరలో బంపర్ మెజార్టీతో గెలవబో తున్నామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాల్లోని మహిళలు కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారన్నారు. నియోజకవర్గంలో శాతం ఓటిం గ్ నమోదు కావడం ఓ రికార్డన్నారు. తనతో పాటు రేయింబవళ్లు కష్టపడి పనిచేసినా పార్టీ నాయ కులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ భర్త కామరాజు, నాయకులు కృష్ణ, హరీష్ తదిత రులు పాల్గొన్నారు.

మడకశిరలో మోస్తరు వర్షం



మడకశిరలో వర్షం పడుతున్న దృశ్యం

మడకశిరరూరల్: మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షం గంటకు పైగా కురవడంతో ఒక సారిగా వాతావారణం చల్లబ డింది. ఈ వర్షం ఖరీఫ్‌లో భూములను దుక్కి చేసుకో వడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. ఇంక నుంచి ఎండతీవ్రత తగ్గి వాతావరణం చల్లబడుతుందన్నారు. ఈ వర్షానికి 10 రోజుల పాటు ఖరీఫ్ వ్యవసాయ పనులు చేసుకోవచ్చునని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉపాధి పనులు చేయడానికి తేమ శాతం బాగుంటుందని కూలీలు చెబుతున్నారు. అదే విధంగా రబీలో బోరు బావుల కిం ద సాగు చేసిన వివిధ రకాల పంటలను మరింతగా అనుకూలంగా ఉందన్నారు. ఇటుక బట్టీలు వేసుకుం టున్న వారు ఇటుకలు తడిసి పోతాయని ప్లాస్టిక్ పేపర్లు కప్పుకోవడానికి ఇబ్బందులు పడ్డారు.

లేపాక్షి: మండలంలోని వివిధ ప్రాంతాలలో శుక్ర వారం సాయంత్రం మోస్తరు వర్షం పడింది. ఈ ఏడాదిలో వర్షం పడడం ఇదే మొదటిసారి. అరగం ట పాటు ఏకధాటిగా వర్షం పడడంతో రైతులు ఆనం దం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో వర్షం పడడం తో చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఫోన్‌ల ద్వారా ఆయా ప్రాంతాల్లో వర్షం పడిందా లేదా అనే విష యంపై ఆరా తీశారు.

చెరువులో పూడికతీత పనులు ప్రారంభం



కోగిర రైతులకు అవగాహన కల్పిస్తున్న మేరీ వటవట్టం

రొద్దం: కోగిర గ్రామ చెరువులో శుక్రవారం పూడిక తీత పనులను టింబక్టు–కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పర్యావరణ సంరక్ష ణలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడు తున్నట్లు సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఇందులో భాగంగా గత 34 ఏళ్లుగా మహిళలు, రైతులు, విక లాంగులు, పిల్లలు, పర్యావరణం, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేస్తున్నామన్నారు. రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయతీలు, 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా నీటి వనరుల మర మ్మతు, పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. రొద్దం మండలంలో కోగిర, శ్యాపురం, కంబాలపల్లి, బీదానిపల్లి, రాచూరు, దొడగట్ట, చెరుకూరు గ్రామాల్లో పనులు చేపడతామని తెలిపారు. కోగిర గ్రామంలో రైతులకు పర్యావరణం, నీటి సంరక్షణ ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ సహ వ్యవస్థాపకురాలు మేరీ వటవట్టం, రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్, ప్రతినిధులు జి.మహేష్, రమేష్, సుకన్య, కో ఆర్డినేటర్లు, కార్యకర్తలు, రైతులు పాల్గొ న్నారు.

రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి



రక్తపోటుపై అవగాహన కల్పిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన

పరిగి: శరీరంలో రక్త పోటును అదుపులో ఉంచుకోక పోతే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నవీన, స్వరూపరెడ్డి తెలిపారు. మం డలంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని వైద్యా రోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ దేహంలో రక్త పీడన నియంత్రణలో ఉండాలన్నారు. రక్త నాళాల్లో పీడనంతో రక్త ప్రవాహం పెరిగినట్లయితే అది రక్తపోటుకు దారి తీస్తుందన్నారు. రక్తపోటు వల్ల గుండె నుండీ రక్త ప్రసరణ తీవ్రత పెరిగి గుండెకు ఒత్తిడి పెరుగుతుం దన్నారు. దీని వల్ల గుండెపోటుకు దారితీస్తుంద న్నారు. దీని నియంత్రణకు నిత్యం వ్యాయామంతో పాటూ యోగా, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వన్నప్ప, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణులకు దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారి టబుల్ ట్రస్టు చైర్మన్ పరిగి వేణుగోపాలరావు భోజ నాన్ని సమకూర్చారు.

కొల్హాపురి మహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయంలో శుక్రవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారి మూల విగ్రహంతో పాటు ఉత్సవ మూర్తికి అభిషేకం, కుంకుమా ర్చన తదితర పూజలు చేశారు. తర్వాత భక్తులు తీసుకొచ్చిన పట్టువస్త్రాలు వెండి, బంగారు ఆభరణాలు, గాజులతో పాటు వడిబియ్యం కట్టి పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు హాజరై ఆలయం చుట్టు జ్యోతులతో ప్రదక్షి ణలు చేసి అమ్మవారికి సమర్పించారు. కొం దరు మహిళలు ఆలయ సమీపాన వెలసిన పాలబావి వద్దకు చేరుకుని గంగపూజ చేసి మొక్కులు తీర్చుకున్నారు. దాతల సహకారం తో ప్రధాన అర్చకుడు వసంతచారి, ఆలయ ప్రాంగణంలో వంటకాలు చేసి భక్తులకు అన్న దానం చేశారు. కార్యక్రమంలో రాజవంశీకుడు రంగప్పరాజు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వాసవీమాతకు ప్రత్యేక పూజలు





ప్రత్యేక అలంకరణలో వాసవీ మాత, సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

హిందూపురం: వాసవీ జయంతిని పురస్కరిం చుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా జరి గాయి. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషే కాలు నిర్వహించి వజ్ర కవచ అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం విశేష పూజలనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ఆలయ ఆవరణలో మహిళ మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం పూజా కార్యక్రమాల తర్వాత 9 గంటలకు వాసవీ ఆలయం వద్ద నుంచి ఆర్యవైశ్య మహిళలు, పురు షులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ఉంటుందని ఇం దులో పాల్గొన్న వారికి లక్కీడీప్ ద్వారా బహుమతి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు రామ్మోహ న్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, పురప్రముఖులు పాల్గొ న్నారు.

కర్ణాటక కానిస్టేబుల్‌పై దాడి

సోమందేపల్లి: ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్ని కల పోలింగ్ రోజు కేతగాని చెరువు గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న కర్ణాటకకు చెందిన కానిస్టేబుల్‌పై టీడీపీ కార్యకర్త రవి దాడి చేసిన సంఘటన ఆలస్యం గా వెలుగోకి వచ్చింది. స్థానిక సర్పంచ్ రామాంజనే యులు తెలిపిన వివరాలు..పోలింగ్ రోజు తప్పతాగి టీడీపీ కార్యకర్త తన కుటుంబ సభ్యుల ఓటు వేయడా నికి పోలింగ్ కేంద్రానికి వచ్చాడు. అడ్డుకోబోయిన కానిస్టేబుల్‌పై టీడీపీ కార్యకర్త రవి చేయి చేసుకొని హంగామా చేశాడు. దీంతో కొద్ది సేపు పోలింగ్ కేం ద్రం వద్ద అలజడి కాగా సర్పంచ్ రామాంజనేయులు హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ నాయుడుకు ఫిర్యాదు చేశారు. గంట తర్వాత ఆలస్యంగా అక్కడికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. వైఎస్సార్‌సీపీ వారు తమకేమన్నా ఎన్నికల ఖర్చులకు డబ్బు ఇచ్చారా అంటూ ప్రశ్నించాడు. కర్ణాటకకు చెందిన కానిస్టేబుల్ పై దౌర్జన్యం చేసినా పోలీసులు కేసు నమోదు చేయకుండా టీడీపీ నాయ కులతో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరించినట్లు విమ ర్శలు వినిపిస్తున్నాయి. ఘటనపై ఎస్ఐ విజయ్‌కు మార్‌ను వివరణ కోరగా బాధిత కానిస్టేబుల్ నుంచి తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హిందూపురం టౌన్: జిల్లాలోని ఉప్పర/సగర విద్యా ర్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకో వాలని భగీరథ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఏడాది 10వ తరగతిలో 375 మార్కులు, ఇంటర్‌మీడియట్‌లో 600 మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ బయోడేటాతో పాటు మార్కుల లిస్టు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను పరిగి రోడ్డులోని మధుర మీనాక్షి కల్యాణమంటపం లో ఈ నెల 25లోపు అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8008544627, 9912394649 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ముస్లిం విద్యార్థులకు..

షహీద్ టిప్పు సుల్తాన్ ఉత్తమ విద్యా ప్రతిభా పుర స్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ఇం డియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ముస్లిం నగారా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమర్ ఫారూక్ శుక్ర వారం తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో పది, ఇంటర్‌మీడియట్, నీట్, జేఈఈలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలో ముస్లింలు విద్యా ర్థులకు పురస్కారాలు అందజేస్తామన్నారు. విద్యా ర్థులు ఆన్‌లైన్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలతో ఈ నెల 25లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 8555926984 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వీరభద్రుడి సన్నిధిలో రైల్వే ఉన్నతాధికారి



నాగేంద్రుని విగ్రహం వద్ద మిశ్రా కుటుంబ సభ్యులు

లేపాక్షి: లేపాక్షి వీరభద్రస్వామి ఆలయాన్ని శుక్ర వారం దక్షిణ భారత రైల్వే సికింద్రబాద్ ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పిడి.మిశ్రా కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలోని దుర్గాదేవి, వీరభద్రస్వాముల వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ విశిష్టతను అర్చకులను అడిగి తెలుసుకున్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

అమరాపురం: ఆలదపల్లికి చెందిన తెలుగు పండి తుడు కృష్ణమూర్తి భార్య స్వర్ణమ్మ (52) శుక్రవారం ఆనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసు కున్న మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప గ్రామానికి చేరుకుని స్వర్ణమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుం బ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటసీ సభ్యు రాలు స్వారక్క, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, సర్పంచ్ గిరిజమ్మ ఉన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఈరలక్కప్ప

కవి జయప్రకాశ్‌కు సన్మానం



కవి జయప్రకాష్‌కు సన్మానిస్తున్న కవులు

హిందూపురం: తపన సాహిత్య వేదిక వ్యవస్థా పకుడు సడ్లపల్లి చిదంబరరెడ్డి అధ్యక్షతన కవి, రచయిత శౌంతి జయప్రకాశ్‌ను ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా స్థానిక కవులు మాట్లాడుతూ హిందూపురం ప్రాంత రచయితలలో అతి కొద్ది మందిలో శౌంతి ముఖ్యలని, ఆయన కథలు, నవలలు, ఆంగ్ల అనువాదాలు చేసి పుస్తకాలుగా ముద్రించారననారు. ఇటీవల ఆయన రాసిన అదృశ్య సంకెళ్లు అనే నవలకు అన్వీక్షకి అనే సాహిత్య సంస్థ బహుమతిని ప్రకటించడం సం తోషకరమన్నారు. కార్యక్రమంలో రచయితలు సిద్దగిరి శ్రీనివాస్, గంగాధర్, బాలగంగాధర తిలక్, నాగమణి, రిటైర్డు ప్రిన్సిపాల్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.